

అవార్డు అందుకుంటున్న విష్ణుమూర్తి

## విష్ణుమూర్తికి బంగారు నంది పురస్కారం

హుస్నాబాద్, జూలై17, ప్రభాతవార్త : నియోజక వర్గంలోని కోహెడ మండలం నాగ సముద్రాల గ్రామానికి చెందిన పెందోట విష్ణుమూర్తికి కళా ప్రపూర్ణ బిరుదుతో పాటు బంగారు నంది పురస్కారం లభించింది. సోమవారం రోజున హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జిసిఎస్ వల్లూర్ గ్రూప్ చైర్మెన్, విఆర్ శ్రీనివాస్ ఫౌడేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో విష్ణుమూర్తికి జ్యోతిర్ వాస్తు, పురోహిత, కళా ప్రపూర్ణ బిరుదులు ప్రధానంతో బంగారు నంది అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం, తెలంగాణ పోలీస్ హౌజింగ్ చైర్మెన్ దామోదర్ ఉపేందర్, నిత్యానంద యోగేంద్రస్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట



వార్త

## చెరుకు బకాయిలు చెల్లిస్తారు.. ఆందోళన వద్దు

### రైతులకు కేన్ కమిషనర్ సూచన

జహీరాబాద్, జులై 17, ప్రభాతవార్త: ట్రైడెంట్ చక్కెర కర్మాగారానికి చెరుకును తోలిన ప్రతి రైతుకు చెల్లించాల్సిన బకాయి బిల్లులను ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదేశాల మేరకు చెల్లించేందుకు యాజమాన్యం చెల్లింపులు ప్రారంభించిందని కేన్ కమిషనర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. త్వరలోనే రైతలందరికి బకాయి బిల్లులు చెల్లించడం జరుగుతందని యాజమాన్యం లిఖిత పూర్వకంగా హామి చేసినట్లు పేర్కొన్నారు. రైతులకు బకాయి డబ్బులు చెల్లించడంతో పాటు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కర్మాగార కార్మికులకు బకాయి పడ్డ జీతాలను సైతం చెల్లించి కర్మాగారాన్ని సకాలంలో ప్రారంభించేందుకు తగు చర్యలు తీసుకుందని, రైతులు ఆధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. యాజమాన్యం బకాయిలు చెల్లించేందుకు చర్యలు తీసుకున్నందున రైతులు గమనించి సహకారం అందించాలని సూచించారు.



మాట్లాడుతున్న బిఎస్పీ నాయకులు సిద్దు రావణ్

## చెరుకు బకాయలు వెంటనే చెల్లించాలి

### బిఎస్పీ నాయకులు సిద్దు రావణ్

జహీరాబాద్, జులై 17, ప్రభాతవార్త: చెరుకు రైతులకు చెల్లించాల్సిన బకాయి డబ్బులను ట్రైడెంట్ చక్కర కర్మాగారం యాజమాన్యం వెంటనే చెల్లించాలని బిఎస్పీ నాయకులు సిద్దు రావణ్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిద్దు రావణ్ మాట్లాడుతూ చెరుకు రైతులకు, కర్మాగారం కార్మికులకు అందించాల్సిన డబ్బులను వెంటనే చెల్లించేలా ప్రభుత్వం యాజమాన్యంపై వత్తిడి లేవాలన్నారు. పలు మార్లు రాష్ట్ర మంత్రులు జహీరాబాద్ వచ్చినా రైతుల గోసలు పట్టించుకున్న పాపానపోలేదని దుయ్యబట్టారు. కర్మాగార యాజమాన్య వెంటనే రైతులకు, కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, లేదకుంటే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని, ఇక ముందు మంత్రులు జహీరాబాద్‌కు వస్తే అడ్డుకోవాల్సి వస్తుందని సిద్దు రావణ్ హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు రాజ్‌కుమార్, రాహుల్, జాన్సన్, యాదగిరి, ప్రేమ్‌కుమార్, సునీల్, చిన్న పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రన్నింగ్‌తో ఆరోగ్యం : సిపి శ్వేత



విజేతలకు బహుమతులు అందిస్తున్న పోలీస్ కమిషనర్ శ్వేత

హుస్నాబాద్, జూలై17, ప్రభాతవార్త

రన్నింగ్‌తో ఆరోగ్యం అని సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత అన్నారు. ఆరోగ్య హుస్నాబాద్ అనే కార్యక్రమం ద్వార రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో నిర్వహించిన 10కె రన్ కార్యక్రమానికి హాజరైరన్ ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రారంభించిన రన్ పట్టణంలోని ఏనె నుండి జనగామ క్రాస్ రోడ్డు నుండి తిరగి హుస్నాబాద్ ఏనె వరకు సాగింది. అనంతరం కమిషనర్ శ్వేత మాట్లాడుతూ ఆరోగ్య హుస్నాబాద్‌లో భాగంగా స్వచ్ఛ హుస్నాబాద్ చైతన్యాన్ని అందరికి తెలియజేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈనెల 6వ తేదీన సిద్దిపేటలోని రంగనాయక్ సాగర్ ప్రాజెక్టుపై మంత్రి హరీష్‌రావు చొరవతో హాఫ్ మారథాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని ఈ మారథాన్‌లో జిల్లాలోని యువతి, యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ రన్‌లో గెలుపొందిన గుడిపల్లి ఇందిర, సంగీత, అక్షిత, షైనీలతో పాటు నితిన్, శ్రీకాంత్, సంపత్, ఆనంద్‌లకు బహుమతులు అందజే శారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెం కన్న, వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి, అడిషనల్ డిసిపి సందె పోగు మహేందర్, ఎసిపి వాసాల సతీష, సీఐ ఎర్రల కిరణ్, ఎస్ఐలు తోట మహేష్, తాండ్ర వివేక్‌తో పాటు స్థానిక కౌన్సిలర్లు రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ కార్యదర్శి రాజిరెడ్డిపై అధిష్టానం వేటు





వెలువడిన నోటీసులు

కొల్చారం, జూలై17 ప్రభాతవార్త: పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డిపై అధిష్టానం వేటు వేసిన ట్లు విశ్వసనీయ సమాచారం. ఇటీవల గాంధీ భవన్‌లో పీసీసీ ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ ఇంచార్జి గాలి అనిల్‌కుమార్‌పై రాజిరెడ్డి అసభ్యకరంగా మాట్లాడటం పట్ల పార్టీ కార్యకర్తలు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. స్పందించిన పార్టీ క్రమశిక్షణ కమిటీ పార్టీకి నష్టం చేకూర్చే విధంగా రాజిరెడ్డి వ్యాఖ్యలు చేయడాన్ని తప్పు పట్టింది. దీంతో పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రా జిరెడ్డికి క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లో పూర్తి వివరణ ఇవ్వాలని పార్టీ క్రమశిక్షణ కమిటీ నిర్దేశిం చినట్లు తెలిపింది.

## నమ్మించి మోసం చేసిన ఘనత బిఆర్ఎస్‌దే

### మండల కో ఆప్షన్ సభ్యులు మజర్

టేక్మాల్, జూలై 17 ప్రభాతవార్త: ప్రజలను నమ్మించి మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వఆనిక దక్కుతుందని టేక్మాల్ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మజర్ అన్నారు. సోమవారం టేక్మాల్ విలేఖరులతో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కల్లబొల్లి వాగ్దానాలతో గద్దెనిక్కి ఐదేళ్ల గడుస్తున్న రైతులకు రుణమాఫి లేదు, ఉచిత ఎరువులు లేవని చేసిన వాగ్దానాలను మరిచి ఉచిత కరెంట్‌పై టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను విక్రయించుకుంటు మళ్లీ గద్దెనెక్కే ప్రయత్నం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఒక్క సంతకంతో రైతులకు రుణమాఫి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పథకమేనన్నారు. కొందరు పని గట్టుకొని రేవంత్‌రెడ్డి పట్ల కొందరు బిఆర్ఎస్ నాయకులు అనుచితంగా మాట్లాడడం సరి కాదన్నారు.

## నేటి నుంచి శ్రావణ మాస ఉత్సవాలు

ఝరాసంగం, జులై 17, ప్రభాతవార్త: జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని శ్రీ దత్తగిరి ఆశ్రమంలో ఈ నెల 18వ తారీఖు నుంచి నెల రోజుల పాటు అదిక శ్రావణ మాసం ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆశ్రమ పీఠాదిపతి మాతృశ్రీ అనసూయ మాత పేర్కొన్నారు. అధిక శ్రావణ మాసం రోజులలో నిత్యం గోపూజ, రుద్ర సహిత దత్తయజ్ఞం, జ్యోతిర్లింగాలకు ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి అభిషేకం, యజ్ఞ పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.

# అందోల్ ఎమ్మెల్యేకు నిరసన సెగ

### దళిత బంధ్ పథకంపై నిరసన

### టిఆర్ఎస్ సర్పంచ్ ఆధ్వర్యంలో ఆందోళన



గ్రామంలో తీర్మాణం చేసిన సంతకాలు పత్రం



దళితబంధు వద్దని గ్రామంలో తీర్మాణం చేస్తున్న దృశ్యం

సంగారెడ్డి బ్యూరో, జూలై 17 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన దళితబంధు పథకాన్ని దళిత నియోజక వర్గం అయిన అందోల్ లోనే తీవ్ర వ్యతిరేకతన ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. స్థానిక ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌పై ఉన్న వ్యతిరేకతే ప్రస్తుత పరిస్థితికి కారణమని తెలుస్తోంది. దళిత నియోజక వర్గమైన అందోల్‌లో దళితుల అభివృధికి స్థానిక ఎమ్మెల్యే ఎలాంటి కృషి చేయక పోగా ప్రభుత్వ పథకాల్లోనసైతం సమ న్యాయం పాటించడం లేదని దళిత వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. వివరాల్లో వెళితే టేక్మాల్ మండల పరిధిలోని సాలోజిపల్లి గ్రామంలో దళిత బంధు అమలు ప్రక్రియలో సమ న్యాయం జరగడం లేదని స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో సోమవారం అందోళన నిర్వహించి దళిత బంద్ పథకాన్ని బహిష్కరించారు. దళిత రిజర్వేషన్‌తో పదవులను అనుభవిస్తూ దళితులకు అన్యాయం చేస్తున్నారంటూ ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌పై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. సాలోజిపల్లి గ్రామంలో దాదాపు 50 నుంచి 80 గడపలుండగా కేవలం 5 కుటుంబాలకు మాత్రమే కేటాయించడం మాత్రమే కాకుండా అందులో మాల వర్గానికి మూడు, మాదిగ వర్గానికి రెండు కేటాయించడం ఎంత వరకు సమంజసం అని వారు ప్రశ్నిస్తూ అందు లోను అర్హులకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**బిఆర్ఎస్ సర్పంచ్ ఆధ్వర్యంలోనే నిరసన**

బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళిత బంధు పథకం అదే పార్టీకి చెందిన సర్పంచ్ ఆధ్వర్యంలో బహిష్కరించడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. దీంతో నియోజక వర్గ పరిధిలో స్థానిక ప్రజా ప్రతినిధుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ పథకాలు అమలు అవుతున్నాయా సందేహాలు తలెత్తున్నాయి. నియోజక వర్గంలో ఎమ్మెల్యే క్రాంతితో పాటు సోదరుల ప్రభాల్యమే కొనసాగుతుందనే దానికి ఈ సంఘటనలు దోహదం చేస్తున్నాయి. ఇప్పటికే నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీతో పాటు స్థానిక ఎమ్మెల్యేపై ఉన్న వ్యతిరేకతకు ఇలాంటి సంఘటను జరగడం మరింత దురదృష్టకరం. స్థానిక ఎమ్మెల్యేపై వ్య తిరేకతకు ఈ సంఘటన ఒక మచ్చుతునక మాత్రమేనని నియోజక వర్గ పరిధిలో సొంత పార్టీలోనే ఆయన అవలంబిస్తున్న విధానాలపైన చాల వ్యతిరేఖత ఉన్నట్లు సన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తొంది. ప్రస్తుతం నియోజక వర్గంలో వీస్తున్న వ్యతిరేక పవనాలతో టికెట్ లభిస్తుందా లేదా అన్న సందేహాల మధ్య ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం ఎమ్మెల్యే క్రాంతికిరణ్ మరింత సంకట పరిస్థితులు ఎదుర్కోక తప్పదని రాజకీయ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.

# రాష్ట్రంలో బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

### కేంద్ర మంత్రి పురుషోత్తం రుపాల



భాజాపా దళిత కార్యకర్తల భూపాల్ నివాసంలో అల్పాహార విందులో పాల్గొన్న కేంద్ర మంత్రి పురుషోత్తం రుపాల

చిన్నశంకరంపేట, జూలై 17, ప్రభాతవార్త: రాష్ట్రంలో బిజెపి బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కేంద్ర పశు సంవర్ధక శాఖ, మత్స్యశాఖ మంత్రి పురుషోత్తం రుపాల అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బిజెపి దళిత కార్యకర్త భూపాల్ ఇంట్లో కేంద్ర మంత్రి పురుషోత్తం రుపాల అల్పాహార విందులో పాల్గొన్నారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ఉన్నంత వరకు దేశం అభివృద్ధిలో ముందుకు పోతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భాజాపా గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. కేంద్ర పథకాలను ప్రజల్లోకి తిసుకెళ్లాలని సూచించారు. పార్టీలో కష్టపడిన వారికి ఫలితం ఉంటుందన్నారు. కార్యకర్త భూపాల్ తల్లితండ్రుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలో ఉన్న శ్రీ సోమేశ్వరాలయం వద్దకు చేరుకోగానే సర్పంచి రాజిరెడ్డి, వేద పండితులు, ఆలయ కమిటి సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎక్కడో గుజరాత్ రాష్ట్రం నుంచి వచ్చి ఇక్కడి శివాలయంలో పూజలు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆలయ చరిత్రను సర్పంచి రాజిరెడ్డి వివరించి తెలిపారు. భగవంతుని కృపా కటాక్షాలు ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, పార్లమెంట్ ఇంచార్జి జయశ్రీ, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, మండలాధ్యక్షుడు పోగుల రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనార్ధన్ రెడ్డి, పరిణిత, జిల్లా ప్రధాన కార్యదర్శులు సుధాకర్‌రెడ్డి, నల్లాల విజయ్, ఎక్కల దేవి మధు, నందారెడ్డి, రామ్ చరణ్, మల్లారెడ్డి, రాచర్ల అశోక్, సంద్రు మధు, యాచం వెంకన్న, వనం నర్సింలు, దశరథ్, నరేందర్‌రెడ్డి, మంజూల, ఆకుల రాజు, మేడి శ్రీను, జంగం శ్రీను, నాగరాజు, గ్రామ సర్పంచి రాజిరెడ్డి, ఉప సర్పంచి జీవన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తల్లి కొడుకులు మృతి

కౌడిపల్లి, జూలై 17, ప్రభాతవార్త:

765డి జాతీయ రహదారిలోని నాగుసాన్‌పల్లి గ్రామ శివారుల్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లి, కొడుకులు తీవ్ర గాయలై నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కొడుకు, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందతూ తల్లి మరిణించినట్లు ఎస్సై శివ ప్రసాద్ రెడ్డి సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం చిలిపిచెడ్ మండలం సొమ్లాతాండ పంచాయతీలోని బట్టుతాండ చెందిన రూడవత్ గోప్యా(40), తన తల్లి రూడవత్ రాంకీ (69)లు ఈ నెల 16వ తేదీన కో త్తపేట తండాలో తమ సమీప బంధువు అంతక్రియలకు హిరోఐ స్మార్టు టిఎస్ 15 ఇడి 4471 నం. గల బైక్‌పై వెళ్లి ఆదే రోజు రాత్రి 8 గంటలకు తిరిగి వస్తున్న క్రమంలో నాగుసాన్‌పల్లి గ్రా మ శివారులో ఎదురుగా అతివేగంగా, ఆజాగ్రత్తగా వస్తున్న టిఎస్ 15 ఎఫ్‌డి 3123 నంబర్ గల షిఫ్టుడిజార్ బలంగా ఢీ కోట్టిందన్నారు. ఈ రోడ్డు ప్రమాదంలో బైక్‌పై ఉన్న వ్యక్తులకు బలమైన రక్తగాయాలు అయిరోడ్డు ప్రక్కన పడి ఉన్నారని ఓ వ్యక్తి రూడవత్ గోప్యా కుమారుడు విజయ్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించగా, వారు పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించిన వెంటనే ఘటన స్థలంకు వచ్చి, రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయలైన వారిని చికిత్స నిమిత్తం108 అంబులెన్స్‌లో నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. కాగా నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి వెళ్లే లోపలే గోప్యా చనిపోగా, రాంకీ పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు ధృవీక రించి, మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా ఆదే రాత్రి 9.30 గంటలకు చికిత్స పొందుతూ ఆమె కూడ చనిపొయిందని ఎస్సై తెలిపారు. మృత్యుని కుమారుడు రూడవత్ విజయ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని తన తండ్రి, నాన్నమ్మ మృత దేహాలకు పోస్టు మార్టం నిర్వహించి, వారికి అప్పగించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

## కూలీ ఆటో బోల్తా.. ఒకరి మృతి

పాపన్నపేట, జులై 17, ప్రభాతవార్త: వ్యవసాయ కూలీలను తీసుకుపోతున్న ఆటో బోల్తా పడ్డ సంఘటనలో ఒకరు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అన్నారంలో చోటు చేసుకుంది. ఎఎస్ఐ సంగన్న తెలిపిన వివరాలు ప్రకారం... అన్నారం గ్రామానికి చెందిన పోచమ్మ (48) ఆదివారం మండలంలోని దుంపలకుంటలో వరి నాట్లు వేసేందుకు కూలీలతో కలిసి ఆటోలో వెళ్లి పనులు ముగించుకుని ఇంటికి ఆటోలో తిరిగి వస్తున్న క్రమంలో అల్లాపూర్ గ్రామ శివారులో ఆటో అదుపుతప్పి బోల్తా పడిందన్నారు. ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలు గాయాలకు గురయ్యారు. తీవ్ర గాయాలకు గురైన పోచమ్మను అటుగా వెళుతున్న వారు ప్రయివేటు వాహనంలో మెదక్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌కు తరలిస్తుండగా మార్యమద్యలో పోచమ్మ కానరానిలోకాలకు చేరిపోయిందన్నారు. మృతురాలి కొడుకు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ సంగన్న వివరించారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన నిర్వహిస్తాం

### టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ వలిహమ్మద్, యాదగిరి



కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్షలో మాట్లాడుతున్న నాయకుడు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : గురుకుల పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుంటే అగస్టు 5న ఇందిరా పార్కు వద్ద పెద్ద యెత్తున అందోళన నిర్వహించడం జరుగుతుందని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ వలిహమ్మద్, ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరిలు తెలిపారు. గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం టిఎస్ యుటిఎఫ్ అధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ వెంటనే విడదల చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యకు ఎంతో ప్రధాన్యత ఇస్తున్నాప్పటికీ సమస్యలను మాత్రం పరిష్కరించడం లేదన్నారు. 6 యేండ్లు గడిచిన గురుకుల పాఠశాలలకు స్వంత భవనాలు లేవన్నారు. ఉపాధ్యాయుల సైత ం సరిపడా లేకపోవడంతో భారం పడుతుందన్నారు. గత 5 యేండ్లుగా గురుకుల ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టడం లేదని ఖాళీగా ఉన్న సిబ్బందిని నియమించడం లేదన్నారు. విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచుతామని ప్రభుత్వం హామీ ఇచ్చిన నేటీ వరకు అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రంలోని అరు సొసైటీలకు కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు చేసి ఏకరూప పాలనను కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురుకుల ఉపాధ్యాయులపై పని భారం మానసిక ఒత్తడి తగ్గించాలన్నారు. ఇతర ఉపాధ్యాయులతో సమానంగా హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం, మెడికల్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించాలన్నారు. కేర్ టేకర్ డిప్యూటీ వార్డెన్‌లను ప్రత్యేకంగా నియమించి ఉపాధ్యాయులను నైట్ డ్యూటీల నుంచి మినహాయించాలన్నారు. 2007లో రెగ్యులరైజ్ అయిన ఉపాధ్యాయులకు నోషనల్ సర్వీసు, పాత పెన్షన్ విధానం వర్తింపచేయాలన్నారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ కోశాధికారి ఎం.కృష్ణ, జిల్లా కార్యదర్శులు కె.కనకరాజు, డి.గిరిబాలు, టి.శివలింగం, జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశం, సి.హెచ్.కృష్ణ, నిరంజన్, నర్సింలు, రాజు, గురుకుల పాఠశాలల కన్వీనర్ కృష్ణ, వెంకటలక్ష్మీ, సరిత, రాంమోహన్, చంద్రకాంత్, రాజిరెడ్డి, సుమన్, రమేష్, రాకేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.2 లక్షల రుణమాఫీ

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

నిజాంపేట, జూలై17 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2 లక్షల రుణ మాఫీ, 4 వేల ఫించన్, 5 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం నిజాంపేట మండల పరిధిలోని రజాక్‌పల్లి, ఖాసీంపూర్ గ్రామం, తండాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు సార్లు ఓటు వేసి గెలిపించినందుకు తమ సమస్యలను మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పట్టించుకోవడం లేదని ఖాసీంపూర్ గ్రామస్థులు, తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం లభిస్తుందని, ప్రజలు కళలు గన్న ఇందిరమ్మ రాజ్యం ప్రతి ఇంట్లో ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడతారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఖాసీంపూర్ గ్రామానికి చెందిన 50 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పల్లె రాంచదర్‌గౌడ్, నిజాంపేట మండల అధ్యక్షులు బక్కన్నగారి లింగంగౌడ్, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, సేవాదళ్ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, చింతల స్వామి, జిల్లా ఎస్టీ సెల్ కార్యదర్శి ధరావత్ విఠల్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రాజయ్య, కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఘనపురం భాగాగౌడ్, మాజీ సర్పంచి నారాగౌడ్, అంజాగౌడ్, రాజిరెడ్డి, నాయిని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తున్న బిఆర్ఎస్ సర్కారు

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి : హరికృష్ణ

సిద్దిపేట రూరల్, జూలై 17, ప్రభాతవార్త : రైతులను అడుగడుగునా బిఅర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ అన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అదేశాల మేరకు నారాయణరావుపేట మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌ను సోమవారం సందరి ్శంచారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత కరెంటు సరఫరా రావడం లేదన్నారు. బిఅర్ఎస్ ప్రభుత్వం మాటలకే తప్ప చేతల్లో ఏమి చేయడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నియోజకవర్గంలోని అన్ని సబ్‌స్టేషన్లను సందర్శిస్తామన్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత కరెంటు ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గౌటి బాబేష్, బీట్ల శ్రీనివాస్, గుర్రం అంజిరెడ్డి, బాగన్న, కరుణాకర్, రమేష్, గుండుకడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



సబ్ స్టేషన్‌ను సందర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు హరికృష్ణ

## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

కొమురవెల్లి, జూలై 17, ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించి జీవో నంబరు 60 ప్రకారం కనీస వేతనం చెల్లించాలని మత్స్య కార్మిక సంఘం జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కిలి బాలకిషన్, సీఐటీయూ నాయకులు అరుట్ల రవీందర్‌లు అన్నారు. కొమురవెల్లి మండల కేంద్రంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్మికులు రోడ్డుపై బైటాయించిన అందోళన చేపట్టగా వారికి సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల, సిబ్బంది న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు పరుశరాములు, సార్ల శ్రీనివాస్, సాయిలు, రాజలింగం, లక్ష్మయ్య, ఉప్పలవ్వ, మల్లేశం, యాదగిరి, నర్సింలు, పుష్ప, కళ, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

## 3రోజుల పాటు 'జాగృతి తీజ్-రక్షా బంధన్ మేళా'

సైఫాబాద్, జులై 17 ప్రభాతవార్త: మహిళా జాగృతి సంస్థ ఆధ్వర్యంలో అన్నా చెల్లెళ్ల బంధానికి ప్రతీకగా నిలిచే రక్షబంధన్, వివాహిత రాజస్తానీ మహిళలు ఎక్కువగా జరుపుకునే జాగృతి తీజ్ పండగ మేళాను ఈ నెల 28,29,30 తేదీలలో హైదర్‌గూడలోని ఇపి గార్డెన్‌లో నిర్వహిస్తున్నామని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ అధ్యక్షురాలు సంగీత భూతాడ, కార్యదర్శి మీనా కస్లీవాల్ ఈ మేళాకు సంబంధించిన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మేళాలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. నిరుపేద మహిళలు ఒక వైపు కుటుంబ భారాన్ని మోస్తూ, మరొక వైపు ఖాళీ సమయంలో తయారు చేసిన చేతి వృత్తుల జైపూర్ అభరణాలు, మృదువైన బోమ్మలు, షోపీస్‌లు, గృహోపకరణలు, రంగు, రంగుల రాఖీలు తదితర కళాకృతుల వస్తువులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారని వారు తెలిపారు.

## స్వామి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలి

**తెలంగాణ బెవరేజెస్ ఛైర్మన్ గజ్జెల నాగేష్**



ఇందిరమ్మ నగర్ బీరప్ప దేవాలయం వద్ద అన్నదానం నిర్వహిస్తున్న తెలంగాణ స్టేట్ బేవరేజెస్ ఛైర్మన్ గజ్జెల నాగేష్

బేగంపేట జులై 17,ప్రభాతవార్త : ప్రజలందరికీ స్వామి అనుగ్రహం ఉండాలని తెలంగాణా రాష్ట్ర బెవరేజెస్ ఛైర్మన్ గజ్జెల నాగేష్ అన్నారు.సోమవారం అమావాస్య సందర్భంగా వార్డు 2 ఇందిరమ్మ నగర్ లోని బీరప్ప దేవాలయంలో గజ్జెల నాగేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అమావాస్యని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం భక్తులతో కల్సి ఆయన పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా దేవాలయం వద్ద అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇక మీదట కూడా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేసారు.ఈ కార్యక్రమంలో బీరప్ప దేవాలయ కమిటీ సభ్యులు,బీఆర్ఎస్ నాయకులు, భక్తులు తరలి వచ్చి పూజలు నిర్వహించారు.

## అమ్మవారికి ఘనంగా పూజలు



పద్మావతి డి.పి.రెడ్డిని సత్కరిస్తున్న ఆలయం ప్రతినిధి

హైదరాబాద్, జులై 17 ప్రభాతవార్త: బోనాలు ఉత్సవాల్లో భాగంగా జైస్వాల్ గార్డెన్‌లో మైసమ్మ అమ్మవారి దేవాలయంలో మాజీ కార్పొరేటర్ కె.పద్మావతి డి.పి.రెడ్డి సోమవారం సందర్శించారు. అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అలయం అర్చకులు ఆమెను శాలువతో సత్కరించి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జైస్వాల్ గార్డెన్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, ఆలయ కమిటి ప్రతినిధులు సి.యాదవరెడ్డి, బి.మధుసూధనచారి, పి.వెంకటేశ్‌గౌడ్, బి.వినోద్‌కుమార్, బి.విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల వేడుకల్లో పూజలు చేసిన శ్రీగణేష్



6వ వార్డు తాడ్ బంద్ ఆలయంలో పూజలు చేస్తున్న బిఆర్ఎస్ నేత శ్రీగణేష్ తదితరులు

అడ్డగుట్ట, జూలై 17 ప్రభాతవార్త: ఆషాడమాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని అదివారం రాత్రి కంటోన్మెంట్ 6వ వార్డు తాడ్‌బంద్,పికెట్, గాంధీ నగర్,మారేడ్‌పల్లి పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన పలహారం బండి,తొట్టెల ఊరేగింపు వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఉమ్మడి ఆంధ్రపాలనలో బీసీల సంక్షేమాన్ని విస్మరించింది కాంగ్రెస్ పార్టీయే

**ఎంబిసి జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ**

చిక్కడపల్లి, జూలై17 ప్రభాతవార్త: ఉమ్మడి ఆంధ్రపాలనలో బీసీల సంక్షేమాన్ని ఆ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఎంబిసి జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ విమర్శించారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ రోజు నిరాధారణకు గురైన చితికిపోయిన కులవృత్తులను, ఆర్థికంగా ఆదుకోవడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని, కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాల హయాంలో బీసీల బడ్జెట్ రూ.2కోట్ల నుంచి రూ.4వేల కోట్లు దాటలేదీ, ప్రభుత్వాల పనితీరువల్ల కులవృత్తులకు సరైన ఆధరణలేక పనుల్లేక జీవనం కష్టకాలంగా సాగిందన్నారు. తెలంగాణ స్వరాష్ట్రంలో సిఎం కెసిఆర్ ఈ వర్గాలకు పూర్వవైభవం తీసుకువచ్చిందని, దేశచరిత్రలో ఎక్కడాలేని విధంగా సంక్షేమపథకాలను అమలు చేస్తోందని, బడుగులకు బాసటగా కెసిఆర్‌తోనే సాధ్యమైందని అన్నారు.



పలహారపు బండ్ల ఊరేగింపులో పాల్గొన్న గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్‌బిలాల్,ఈకార్యక్రమంలో జాంబాగ్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

## ముదిరాజ్ కులస్తులను బిసి ఎ జాబితాలో చేర్చేందుకు ఆర్డినెన్స్ విడుదల చేయాలి



సంఘం కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న పుట్టి యాదగిరి ముదిరాజ్

హైదరాబాద్, జులై 17 ప్రభాతవార్త: సంవత్సరాలు తరబడి ముదిరాజ్ కులస్తులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో తమ సత్తా చూపించవలసి వస్తుందని తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పుట్టి యాదగిరి ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముదిరాజ్ కులస్తులను బిసి డి జాబితా నుంచి ఎ జాబితాలోకి మార్చాలని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని కోరారు. సంఘం ఆధ్వర్యంలో అంబర్‌పేటలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో 16 శాతం ఉన్న ముదిరాజ్ కులస్తులను అన్ని రాజకీయ పార్టీలు దశాబ్దాలు తరబడి ఓటు బ్యాంకుగా వాడుకుని ఎన్నికల అనంతరం కరివేపాకును తీసిపారేసిన విధంగా తీసివేస్తున్నాయని ఆరోపించారు. ముదిరాజ్ కులస్తులను పార్టీలు, ప్రభుత్వాలు పార్టీల జెండాలు మోయడానికే వాడుకుంటున్నాయని, ఏలాంటి పదవుల్లో నియమించడం లేదని, అభివృద్ధి, సంక్షేమం గురించి పట్టిచుకోవడం లేదని ఆయన నిశితంగా విమర్శించారు. ఇప్పటికైనా ముదిరాజ్‌ల డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం సలహాదారు తూర్పు రామ్‌చందర్‌ముదిరాజ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు చింతల నవీన్‌ముదిరాజ్, ఉపాధ్యక్షులు ఎం.సతీష్‌ముదిరాజ్, డొప్ప అంజయ్యముదిరాజ్, దానవేణి శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఆచరణాత్మక ప్రదర్శనతో నమ్మకాలను మార్చడం'పై 23న శిక్షణ

సైఫాబాద్, జులై 17 ప్రభాతవార్త: ఒక వ్యక్తి ఒక అంశాన్ని నమ్ముకున్నట్లైయిత్ అతని జీవనంలో నమ్ముకున్న విధంగా మారగలరని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మోతుకూరి రాంచందర్ తెలిపారు. సైకాలజిస్టుల నైపుణ్యాభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సంస్థ తమ అసోసియేషన్ అని ఆయన స్పష్టం చేశారు. సోమవారం నాడిక్కడ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానసిక సమస్యల నివారణలో కౌన్సిలింగ్ పాత్ర ఎంతో కీలకమైనదని ఇది ఒక ఆయుధంగా పనిచేస్తుందని మానసిక ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం చాలా అవసరమన్నారు. సంఘం సభ్యులు నైపుణ్యాల పెంపుదలకు గాను సిసిఇ పేరున కౌన్సిలింగ్ నిరంతరంగా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఇందులో భాంగంగా ఈ నెల జులై, ఆగస్టు నెలల్లో ప్రతి ఆదివారం సైకాలజిస్ట్‌లకు దృశ్య మాధ్యమం ద్వారా ఉచితంగా శిక్షణలు ఇస్తున్నామని తెలిపారు. ఆదే విధంగా ఈ నెల 23న సికిం ద్రాబాద్‌లో 'ఆచరణాత్మక ప్రదర్శనతో నమ్మకాలను మార్చడం' అనే విషయంపై శిక్షణ ఇస్తున్నామని ఆయన తెలిపారు. వివరాలకు 9533660938లో సంప్రదించాలని కోరారు. ప్రతి వ్యక్తికి అనుభవాలు, ఆలోచనలతో పరిస్థితులు ప్రభావాలతో నమ్మకం మారుతుందని, నమ్మకాలు మారడం జీవితాన్ని సమయానుకూలంగా నమ్మకాలను మార్చుకోవడం ద్వారా జీవితాలు సుఖమయం అవుతాయని వివరించారు. ఈ శిక్షణను ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్ డా.శిల్ప నిర్వహిస్తారని తెలిపారు

## అమ్మవారిని వేడుకుంటే కోర్కెలు నెరవేరుతాయి

**మంత్రి తలసాని**



మారేడ్‌పల్లి మైసమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్,జూలై 17 ప్రభాతవార్త: మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ మైసమ్మ అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆలయ నిర్వాహకులు, బిఆర్ఎస్ నేత టీ.క్రిష్ణ యాదవ్ (కిట్టు యాదవ్), తిరుమల్ వంశీల ఆధ్వర్యంలో నిర్వహించిచన అషాడమాసం బోనాలు, పలహార బండి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం రాత్రి మారేడ్‌పల్లి మైసమ్మ దేవాలయం వద్ద నిర్వహించిన పలహార బండి ఊరేగింపులో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలహార బండి ఊరేగింపు వేడుకల్లో మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నెక్రిషాంక్, బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, మల్కాజిగిరి, సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌ఛార్జిలు మర్రి రాజశేఖర్ రెడ్డి, తలసాని సాయికిరణ్ యాదవ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, నళిని కిరణ్‌లతో పాటు వివిధ పార్టీల నాయకులు సన్నీ యాదవ్, గడ్డం శ్రావన్ యాదవ్, సాయిప్రసాద్, బద్రినాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాలంటేనే జనజాతర, సామాజిక పండుగ

**తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా**



నాట్యగురువులను సత్కరిస్తున్న దామోదరగుప్తా, దైవజ్ఞశర్మ, రమణారావు, లలితారావు, దివ్యవాణి తదితర అతిథులు

రవీంద్రభారతి, జూలై 17 ప్రభాతవార్త : తెలంగాణ బోనాల జాతర పేరుమీద భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబిసి ఫౌండేషన్ అధినేతలు లయన్ కె.వి.రమణా రావు, లయన్ లలితారావులు తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాలను అంగరంగ వైభవంగా కళాకారుల ఆట పాట పోతరాజుల విన్యాసాలతో రవీంద్రభారతిని హోరెత్తిస్తూ జాతర ఘనంగా నిర్వహించడం హర్షదాయకమన్న ముఖ్యఅతిథి తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదరగుప్తా బోనాలంటేనే ఒక జనజాతర, ప్రజలంతా ఇంటిబయటకు వచ్చి మూకుమ్మడిగా అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచి జరుపుకొనే సామాజిక పండుగని, దేశంలో కేవలం తెలంగాణకే పరిమితమైన ఈ పండుగను ప్రజారోగ్యం కోరుతూ ప్రభుత్వపరంగా నిర్వహించుకోవడం ప్రత్యేకతని, నేటి అధునాతన సాంకేతికయుగంలో పిల్లలను కళలవైపు ప్రోత్సహిస్తూ కాపాడుతున్న తల్లిదండ్రులను, నాట్యాచార్యులను అభినందనీయులని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి దామోదరగుప్త విశిష్ట అతిథులు దైవజ్ఞశర్మ, నగర డీసిపి రామదాసు తేజావత్, సినీనటి దివ్యవాణి, రమణారావు, లలితారావు, మారుతి వరుణ్, ఎం.వసుధ తదితరులతో కలిసి నేటి తెలంగాణ బోనాల జాతర ప్రదర్శనల్లో పాల్గొన కళాకారుల ప్రముఖ నాట్యగురువులు సంపత్; శ్రీశైలం; పద్మజాశర్మ; విష్ణుప్రియ; కృష్ణవేణి, సింధు; మౌనిక, సంధ్యారాణి తదితరులతోపాటు కళాకారులను ఘనంగా సత్కరించారు. ఉదయం నుండి రాత్రి వరకు జరిగిన ప్రదర్శనలు హాజరైన అశేష ప్రేక్షకులను ఉర్రూతలూగించి మంత్రముగ్ధులను చేశాయి.

## ఘనంగా పలహార బండి ఊరేగింపు



బోనాల ఉత్సవాల్లో తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న వైఎస్ఆర్ సిపి మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ తాడిపత్రి బోగతి నారాయణ రెడ్డి

యూసుఫ్‌గూడ, జూలై 17, ప్రభాతవార్త : వివేకానంద నగర్‌లోని శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయంలో బోనాలు పలహార బండి ఊరేగింపులో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. డివిజన్ బిఆర్ఎస్ యువజన అద్యక్షులు దేవిరింటి మస్తాన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రముఖులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. ఈవేడుకల్లో వైఎస్ఆర్ సిపి మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ తాడిపత్రి బోగతి నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కాయితీ యాదవరెడ్డి, శ్రీనువాస్‌రెడ్డి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**గాయత్రినగర్‌లో..** గాయత్రి నగర్ గణేష్ ఉత్సవ కమిటి, సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలనీ లోని బంగారు మైసమ్మ అమ్మవారికి బోనం, తొట్టెల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు.

## రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి

**హైకోర్టు న్యాయవాది షేక్ జిలాని**

హైదరాబాద్,జులై 17,ప్రభాతవార్త: ప్రభుత్వం వీలైనంత తొందరగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేయాలని హైకోర్టు అడ్వకేట్ షేక్ జిలానీ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హనీఫా బీ వారసులు రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ మండలం, మన్సూరాబాద్‌లో పలు సర్వేనెంబర్లలో సుమారు పదివేల ఎకరాల భూమిని 50వేలమందికి వందగజాల చొప్పున పంపిణీ చేశారని కానీ ఆభూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరగలేదన్నారు. దీంతో న్యాయం కోసం వేలాదిమంది కోర్టుల్లో పిటిషన్లు వేశామని కోర్టుసైతం ఆయా భూములను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని తెలిపిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించిన సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో అడ్వకేట్ సునీల్‌బాబు పాల్గొన్నారు.

### బిసిలను సిఎం మరోసారి మోసం చేయడమే

సైఫాబాద్, జులై 17 ప్రభాతవార్త: చేతి వృత్తిదారులు, కుల వృత్తిదారులైన బిసిలకు లక్ష రూపాయలు ఇస్తామని సిఎం కెసిఆర్ ప్రకటించడం అంటే బిసిలను మరొకసారి మోసం చేయడమేనని బిజెపి ఓబిసి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ ఆరోపించారు. రాష్ట్రంలో 5.5 లక్షల మంది బిసిలు లక్ష రూపాయల కోసం దరఖాస్తు చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 400 కోట్లు కేటాయించడం అన్యాయమన్నారు.

## మంత్రి చేతులమీదుగా అశోక్‌తేజకు డా. సినారె సాహిత్య పురస్కారం

నాంపల్లి, జులై 17 ప్రభాతవార్త : తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రముఖ సినీగీత రచయిత, జాతీయ పురస్కార గ్రహీత డా. సుద్దాల అశోక్‌తేజకు 2023 సంవత్సరానికిగాను జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్ డా. సి.నారాయణరెడ్డి సాహిత్య పురస్కారాన్ని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతులమీదుగా ఘనంగా సత్కరించి ప్రదానం చేయనున్నట్లు తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య తెలిపారు. ఈ నెల 27 గురువారం ఉదయం 10.30గంటలకు పరిషత్తులోని దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగే డా. సి.నారాయణరెడ్డి 92వ జయంతి ఉత్సవంలో పరిషత్తు అధ్యక్షుడు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగే డా. సి.నారాయణరెడ్డి 92వ జయంతి ఉత్సవానికి ముఖ్యఅతిథిగా మంత్రి తన్నీరు హరీష్‌రావు విచ్చేసి విశిష్ట అతిథులు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఛైర్మన్ డా. కె.వి.రమణాచారి, డా. జె.చెన్నయ్య తదితర ప్రముఖులతో కలిసి డా. సుద్దాల అశోక్‌తేజను శాలువా, జ్ఞాపికలతో సత్కరించి డా. సి.నారాయణరెడ్డి సాహిత్య పురస్కారం, పురస్కారం కింద 25వేల రూపాయల నగదు బహుమతిని అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీమతి సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు ముద్రించిన పదిమంది కవయిత్రులు, రచయిత్రుల గ్రంథాలను అతిథుల చేతులమీదుగా ఆవిష్కరింపజేయనున్నట్లు చెన్నయ్య విశదీకరించారు. అధికసంఖ్యలో డా. సినారె, డా. అశోక్‌తేజ అభిమానులు, సాహితీప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మార్ట్‌లో సిబ్బందిని ఇబ్బంది పెట్టిన వారిపై కేసు నమోదు

బేగంపేట జులై 17,ప్రభాతవార్త : బేగంపేట ప్రధాన రోడ్డులో ఉన్న ఏ అండ్ టీ వైన్ మార్ట్‌లోకి గుర్తు తెలియని ఇరువురు వ్యక్తులు కౌంటర్ లోకి అక్రమంగా ప్రవేశించి సిబ్బందిని ఇబ్బంది పెట్టిన ఘటనపై బేగంపేట పోలీస్‌స్టేషన్ లో కేసు నమోదైంది.పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.బేగంపేట ప్రధాన రోడ్డు ప్రకాష్ నగర్ మెట్రో స్టేషన్ వద్ద బేగంపేట మయూరి మార్గ్‌కు చెందిన తార్కంపేట శ్రీనివాస్ ఏ అండ్ టి వైన్ షాప్ నిర్వహిస్తున్నారు.ఈ నెల 16వతేదీన సుమారు గం 10.50నిల సమయంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వైన్‌షాప్‌కు వచ్చి కౌంటర్ లోకి బలవంతంగా ప్రవేశించి తమ సిబ్బందితో చేతులతో పందెం కాసి వస్తువులను పాడుచేసి ఇబ్బంది పెట్టారని శ్రీనివాస్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటన అంతా సీసీటీవీ కెమెరాలలో రికార్డు అయిందన్నారు.వచ్చిన ఇద్దరు వ్యక్తులు టీఎస్ 09 ఈ జడ్ 4716 ద్విచక్రవాహనంపైన పారిపోయారన్నారు. దుకాణంలోకి అక్రమంగా ప్రవేశించడంతో పాటు సిబ్బందిని ఇబ్బంది పెట్టి వస్తువులను పాడు చేసిన వారిని గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని శ్రీనివాస్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆర్.జయచందర్ తెలియజేసారు.

## ఆరోగ్యమిత్రులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను చేపడుతాం**



ప్రసంగిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య మిత్రల రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య

చిక్కడపల్లి, జులై 17 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆరోగ్యమిత్రులకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య మిత్రల రాష్ట్ర స్థాయి సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ మాట్లాడుతూ ఆరోగ్య మిత్రులకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని, రాష్ట్రంలో సుమారు 800 మంది 16 సంవత్సరాలుగా పనిచేస్తుంటే వేతనం మాత్రం రూ.15,600 మాత్రమే ఇవ్వడం దారుణం అని అన్నారు. జీవో నెంబరు 60 ప్రకారం వీరికి డేటాఎంట్రీ ఆఫీసర్ గా బాధ్యతలను ఇవ్వకుండా నాల్గవ తరగతి అన్‌స్కిల్డ్ వేతనం ఇవ్వడం అన్యాయం అని అన్నారు. ఆరోగ్య మిత్రాలు డిమాండ్ చేస్తున్నట్లుగా రూ.28వేలకు పూర్తిగా అర్హులని, వెంటనే వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే ఆరోగ్య ట్రస్ట్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని, అవసరమైతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, వీరికి సిఐటియు అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఎం.కుమార్, ఉపాధ్యక్షుడు పి.విష్ణు, సంఘం నేతలు నరేశ్‌కుమార్, మహేందర్, చిరుమప్ప, గోవిందరెడ్డి, స్వామి, అనూజ, స్వప్న, సుమ పాల్గొన్నారు.

## ప్రతిభా రత్న అవార్డును అందుకున్న రత్నమాల



త్యాగరాయ గానసభలో ప్రతిభా రత్న అవార్డును కోదండరాం చేతుల మీదుగా అందుకుంటున్న ప్రముఖ సీరియల్ నటి రత్నమాల

నార్సింగి, జులై 17 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ ప్రాంతానికి చెందిన ప్రముఖ సీరియల్ నటి రత్నమాల తెలంగాణ జన సమితీ అధ్యక్షులు కోదండరాం చేతుల మీదుగా "ప్రతిభా రత్న" అవార్డును అందుకున్నారు. ఈటీవి, జీతెలుగు ప్రసార సాధనాల్లో వస్తున్న అనేక టీవీ సీరియళ్లలో ఉత్తమ నటనను కనబర్చిన రత్నమాలకు వల్లూరి ఫౌండేషన్ ప్రతినిధులు ఈ అవార్డును ప్రకటించారు. శనివారం హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభ వేదికపై ఇతర నటీ, నటులతో కలిసి ఆమె ఈ అవార్డును అందుకొన్నారు. ఈ అవార్డుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కోదండరాం మాట్లాడుతూ ప్రతీ ఒక్కరిలో ఏదో ఒకరకమైన ప్రతిభ ఉంటుందని, దాన్ని గుర్తించి సానబెడితే అద్భుతమైన ఫలితాలు వస్తాయన్నారు. ఎంచుకున్న రంగంలో శిఖరాగ్రానికి చేరుకునేందుకు కష్టపడి పని చేసే వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు, అవార్డులు అన్నీ నడుచుకుంటూ వస్తాయన్నారు. ఇతరుల మనస్సులను రంజింప చేసేలా, ఆకట్టుకునేలా నటించడం చాలా కష్టమైన పని అన్నారు. నటనలో నవరసాలను పలికించే సామర్థ్యంను కలిగిన వారే సినిమా, సీరియళ్ల ప్రపంచంలో రాణిస్తారని తెలిపారు. అన్ని రంగాలలో మంచీ, చెడు ఉంటాయని, హంస వలే మంచిని మాత్రమే తీసుకొని చెడును వదిలేసుకుంటూ ముందుకు సాగిపోయే వారికి సక్సెస్ లభిస్తుందన్నారు. ఈ అవార్డు రావడం పట్ల రత్నమాల స్పందిస్తూ చాలా సంతోషంగా ఉందన్నారు. వెన్నుతట్టి ప్రోత్సహించే వారు, అభినందించే వారుంటే నటనలో మేము పడే కష్టాలన్నింటిని మరిచిపోయి మరింత ఉత్సాహంగా నటిస్తామన్నారు. ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచిందని, మంచి మంచి పాత్రలను ఎంపిక చేసుకొని ప్రేక్షక దేవుళ్లను మెప్పించేందుకు మరింత కష్టపడి నటిస్తానని రత్నమాల తెలిపారు. రత్నమాలకు అవార్డు వచ్చిన విషయం తెలుసుకొన్న ఆమె అభిమానులు, స్థానికులు ఆమె ఇంటికి వెళ్లి, ఫోన్‌లలో అభినందనలు తెలుపుతున్నారు.

## నేటి నుంచి హుస్సేన్‌సాగర్‌లో మాన్‌సూన్ రెగట్టా పోటీలు



పోటీలకు సిద్ధమైన బాల బాలికలు

హైదరాబాద్, జులై 17,ప్రభాతవార్త: నగరవాసులుఅత్యంత ఆసక్తిగా ఎదురుచూసే మాన్‌సూన్ రెగట్టా పోటీలకు హుస్సేన్ సాగర్ సిద్ధమైంది. ఈమేరకు మంగళవారం పోటీలు ప్రారంభం కానున్నాయి.మాన్‌సూన్‌రెగట్టా రోలింగ్ ట్రోఫి ,ప్రతిష్టాత్మకమైన ఎస్‌హెచ్ బాబు మెమోరియాల్ ట్రోఫీలు ఉత్తమ నావికులను గుర్తించి పథకాలు అందజేయనున్నారు. ఈపోటీల్లో తొలిసారిగా బాలబాలికలకు అండర్ 19విభాగంలో 420మిక్స్‌డ్ క్లాస్‌ను పరిచయం చేయనున్నారు. మలేషియాకు చెందిన లియోనార్డ్ చిన్ అధ్యక్షతన ఇజ్రాయెల్‌కు చెందిన రాన్‌యాఫే ,ఇండియాకు చెందిన కల్నల్ కన్వర్‌తో కూడిన అంతర్జాతీయ జ్యూరీ బృందం న్యాయనిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. సబ్‌జూనియర్స్‌లో జరిగే టీమ్ రేసింగ్ ఈవెంట్‌కు భారత కెప్టెన్ అభిమన్యు పాటంకర్ ఛీఫ్ అంపైర్‌గా వ్యవహరించనున్నారు. ఇప్పటికే భోపాల్, మైసూర్, గోవా, చెన్నై నుంచి ఎంట్రీలు రాగా హైదరాబాద్‌కు చెందిన వారే ఎక్కువ మంది ఉన్నారు.



తెలంగాణ ఆషాడ మాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం పలు దేవాలయాల్లో అంగ రంగ వైభవంగా పలహారపు పండ్ల ఊరేగింపును నిర్వహించారు. గౌలిగూడ వద్ద తెలంగాణ బజరంగ్ సేనా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేధిక నుంచి పలహారపు బండ్ల ఊరేగింపునకు స్వాగతం పలికారు. ఈకార్య క్రమంలో బజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త,సూర్యశుక్లా తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తెలంగాణ రావాలని ప్రత్యేక పూజలు

**టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**



కట్టమైసమ్మ ను దర్శించుకున్న టీడీపీ నేతలు

ధర్నాచౌక్, జులై 17, ప్రభాతవార్త: తెలంగాణ ప్రజలు కోరుకున్న నిజమైన సామా జిక తెలంగాణ రావాలని కట్టమై సమ్మకు ప్రత్యే క పూజలు నిర్వహించామని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా తెలిపారు. సోమవారం ఆయన టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ కమిటీ నాయకులతో కలిసి లోయర్ ట్యాంక్‌బండ్‌లోని కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చీకటి పాలన పోవాలని, నీళ్లు, నిధులు మరియు శాంతి, సహనంతో కూడిన తెలంగాణ వచ్చి, ప్రజలంతా సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని కోరుకు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, చంద్రమోహన్‌గౌడ్, సత్యనారాయణ, వై.ఎల్. నరసింహగౌడ్, ఎల్.రవిగౌడ్, యాదగిరి పాల్గొన్నారు.

## మలక్‌పేటలో ఘనంగా అమ్మవారి ఘటాల ఊరేగింపు



మలక్‌పేట, జులై 17 ప్రభాతవార్త : మలక్‌పేటలో అమ్మవారి ఘ టాల ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి ఓల్డ్ మలక్‌పేట శ్రీ పోచమ్మ దేవాలయంలో బోనాల పం డుగ పురస్కరిం చుకుని అమ్మవారి ఘటాల ఊరేగింపు కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు పిటి.శంకర్‌ముదిరాజ్, కొమురెల్లి రాజశేఖర్‌రెడ్డి, తులసి సురేష్‌కుమార్, ముప్పిడి శ్రీనివాసులు ప్రారంభించారు. దేవాలయం నుంచి ప్రారంభమైన అమ్మవారి ఘటాల ఊరేగింపు పంచశీల గ్రంథాలయం మీదుగా వివిధ కాలనీల మీదుగా మహంకాళి దేవాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా భవిష్యవాణి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చౌకీ రవికుమార్, నరేందర్ ముదిరాజ్, చౌకిరాజు, శివరాజ్, పుల్కం శ్రీనివాం, వెంకటేష్, తిన్నోసింగ్,ఘటం బాబా పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సదాశివపేట, జులై 17, ప్రభాతవార్త:** ఈ నెల 18వ తారీఖున టౌన్ 2 విద్యుత్ ఫీడర్‌పై ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు వివరించారు. పట్టణంలోని ఫయాజ్ నగర్, గురజాత్ వెంచర్, వికారాబాద్ రోడ్డు, రహమత్ నగర్, కాశెట్టి వెంచర్, సంగం వెంచర్, గొల్ల కేరి, గంజి వెనుక భాగం, హరిజన వాడ, గాంధీ చౌక్, పాతకేరి, ఎడ్ల బజార్, తిలక్‌రోడ్, శాస్త్రి రోడ్, లోపలి కోట, మండల పరిషత్ కార్యాలయం, మహమ్మద్ నగర్, దుర్గమ్మ ఆలయం పరిసరాల్లో విద్యుత్ సరపరాలో అంతరాయం ఉంటందుని, అందుకు వినియోగదారులు విద్యుత్ అధికారులు సహకరించాలని వినతి చేశారు.

## శాంతినికేతన్ విద్యార్థులకు సన్మానం



శాంతినికేతన్ విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

**సదాశివపేట, జులై 17, ప్రభాతవార్త:** జాతీయ స్థాయి పరీక్షల్లో, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ చాటిన పట్టణంలోని శాంతినికేతన్ పాఠశాల పూర్వ విద్యార్థులను వెంకటాపురం ఎంపిటిసి సభ్యులు ఒగ్గు శ్రీనివాస్, రుద్ర శ్రీనివాస్‌లు ఘనంగా సన్మానించారు. సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయుల, పోషకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాలి పటేల్ ప్రభ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సహకారం అందిస్తే విద్యార్థులు మంచి విద్యను అందుకునే అవకాశం ఉంటుందని, క్రమ శిక్షణతో కూడిన విద్యతో కలిగే ప్రయోజనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల పోషకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**మనూర్, జులై 17, ప్రభాతవార్త:** మండలంలోని రాయిపల్లి నరగామానికి చెందిన హౌమద్ హుస్సేన్ మెరుగైన చికిత్స అందుకునేలా సోమవారం డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేశారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సహకారంతో సిఎంఆర్ఎఫ్‌లో చికిత్స అందుకునేందుకు చెక్కును మంజూరు చేయించి బాధితుడు హైమద్ హుస్సేన్ స్వగృహంలో చెక్కును అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాంచెందర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ శివరాజ్, మాషు పటేల్, మాజీ ఎంపిటిసి సభ్యులు సంజీవ్ పాటిల్, నాయకులు జానీ పటేల్, అబేద్, పండరిరెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఆత్మకూర్ నాగేష్



కుటుంబ సభ్యులతో కలిసి ఏడుకొండల వెంకటేశ్వరుని దర్శించుకున్న ఆత్మకూర్ నాగేష్

**సదాశివపేట, జులై 17, ప్రభాతవార్త:** ఆంధ్ర ప్రదేశ్‌లో ఏడుకొండలపై కొలువున్న శ్రీ వెంకటేశ్వరస్వామిని సోమవారం బిఆర్ఎస్ నాయకులు ఆత్మకూర్ నాగేష్ కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని శ్రీవారిని వేడుకున్నట్లు నాగేష్ పేర్కొన్నారు. రైతులపై వరుణుడు కరుణించి అవసరం మేరకు వర్షాలు కురిపించి పంటలు పచ్చగా పండాలని, పంట దిగుబడి పెరిగి రైతు ఆర్థికంగా స్థిరపడేలా కరుణించాలని వేడుకున్నట్లు వివరించారు.

## ముదిరాజ్ సంఘానికి పులిమామిడి రాజు కృతజ్ఞతలు

**సదాశివపేట, జులై 17, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముదిరాజన కుల బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా సహకరించిన పట్టణ ప్రజలకు, బోనాలు తిలకించేందుకు తనను ఆహ్వానించి ముదిరాజ్ సంఘం బాధ్యులకు బిఆర్ఎస్ రాష్ట్ర నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో జరిగిన బహుజనుల, గంగపుత్ర సంఘం, యాదవ సంఘాల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు సైతం ఘనంగా కొనసాగాయన్నారు. బోనాలు ప్రశాంతంగా జరుపుకున్న ఆయాకుల సంఘాల నాయకులకు, బోనాలను ప్రశాంతంగా తిలకించిన ప్రజలకు పులిమామిడి రాజు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## ముగిసిన ఇష్టలింగ పూజ



ప్రవచనాలు చేస్తున్న కాశీ జగద్గురువు

**సదాశివపేట, జులై 17, ప్రభాతవార్త:** శ్రీ కాశీ జగద్గురువు శ్రీశ్రీశ్రీ 1008 డాక్టర్ చంద్రశేఖర శివాచార్య మహాస్వామి సాన్నిదనయంలో ఈ నెల 11వ తారీఖు నుంచి కొనసాగిన సామూహిక ఇష్టలింగ పూజ, సిద్ధాంత శిఖామణి ప్రవచనాలు ఈ నెల 15వ తారీఖు వరకు నిర్వహించినట్లు వరశైవ సమాజం చైకీ మఠం అధ్యక్షులు చీల మల్లన్న పేర్కొన్నారు. కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు తిలకించేందుకు పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని కార్యక్ర మాలను విజయవంతం చేసిన భక్తులకు చీల మల్లన్న అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని జగద్గురువు దీవించినట్లు పేర్కొన్నారు. సిద్ధాంత శిఖామణి సమాప్తి కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ పిల్లోడి జయమ్మ, గౌరవ అధ్యక్షులు బోడ గామ శ్రీశైలం, కోశాధికారి పులిమామిడి వీరేశం పాల్గొన్నారు.

### భారతీయుల్లో పెరుగుతున్న ఒత్తిడి స్థాయి

భారతదేశంలోని బేయర్స్ కన్స్యూమర్ హెల్త్ డివిజన్ నుంచి నెంబర్‌వన్ తల నొప్పి నివారణ బ్రాండ్ సారిడాన్ తన జాతీయ తలనొప్పి సర్వే యొక్క రెండవ ఎడిషన్‌ను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం తలనొప్పిని అనుభవిం చిన స్పందనదారులలో ఆశ్చర్యపరిచే రీతిలో 93శాతం మంది గుర్తించదగిన పెరుగుదలను చూశారు. మహమ్మారి తర్వాత వారి ఒత్తిడి స్థాయిలు పెరిగినట్లు ప్రతి ముగ్గురిలో ఒకరు భావిస్తున్నట్లు నివేదిక వెల్లడించింది.

### స్టూడియో జేతో టుట్రల్ వాక్స్ ఇండియా

అవార్డు గెలుచుకున్న చికాగో కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న కార్-కేర్ కంపెనీ టుట్రల్‌వాక్స్ ఇండియా తమ రెండు కొత్త-కో బ్రాండెడ్ కార్ కేర్ స్టూడియోలకు ఆంధ్రప్రదేశ్‌లోని విజవాడ మరియు గుంటూరులో ప్రారంభించినట్లు ప్రకటించారు. ఈ రెండు స్టూడియోలు స్టూడి యోతో భాగస్వామ్యం చేసుకుని ప్రారంభించారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిఎస్ సిపిఎస్ ఈయు రాష్ట్ర ఉపాధ్యక్షులు

## సంకల్ప రథయాత్రను జయప్రదం చేయాలి

### టిఎస్‌సిపిఎస్‌ఈయు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్

**సదాశివపేట, జులై 17, ప్రభాతవార్త:** సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న పాత పెన్షన్ సాధ సంకల్ప యాత్ర ఈ నెల 29వ తారీఖున సంగారెడ్డి జిల్లాలోకి ప్రవేశిస్తోందని టిఎస్ సిపిఎస్‌ఈయురాష్ట్ర ఉపాధ్యక్షులు పోల శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణంలోని ఉజ్వల జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించిన టిఎస్ సిపిఎస్ ఈయు జిల్లా కార్యవర్గ సమావేశానికి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 1 లక్ష 72వేల మంది సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు నూతన పెన్షన్ సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న సంకల్ప రథ యాత్రను ఈ నెల 29న ఉదయం 9 గంటలకు సంగారెడ్డి పట్టణంలోని పిఎస్ఆర్ గార్డెన్ నుంచి బైక్ ర్యాలీతో స్వాగతం పలికి టిఎన్‌జిఓ భవన్ వరకు కొనసాగుతుందన్నారు. ఉదయం 10 గంటలకు టిఎన్‌జిఓ భవన్‌లో సిపిఎస్ రద్దు కొరకు సభ నిర్వహిస్తారన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న యాత్ర, సభలను జయవంతం చేసేందుకు జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ పెద్ద సంఖ్యలో చేరుకోవాలని వినతి చేశారు. కార్యక్రమంలో టిఎస్ సిపిఎస్ ఈయు జిల్లా అధ్యక్షులు రాంచెందర్, ప్రధాన కార్యదర్శి వర ప్రసాద్, రాష్ట్ర నాయకులు అంజన్న, కోశాధికారి జన్నాడ మల్లేశం, జిల్లా నాయకులు భాస్కర్, రామకృష్ణ, గోపాల్, సాయిలు చారి, ఫారుఖ్, ప్రకాశ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబీకులకు ఆర్థిక సాయం అందజేత



బాదిత కుటుంబీకులకు సహాయం అందజేస్తున్న వైస్ ఎంపిపి

**హత్నూర జులై 17, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాదిత కుటుంభీకులకు హత్నూర మండల ప్రజాపరిషత్ మాజీ ఉపాధ్యాక్షులు శ్రీనివాస్‌రెడ్డి 50వేల ఆర్థిక సహాయంను అందజేశారు. హత్నూర మండలం నవాబుపేట గ్రామానికి చెందిన అవుసలి శ్రీశైలం, ఎరుకలి రాములు ఈనెల 3న, మండలం పరిధిలోని మల్కాపూర్ గ్రామసమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంగతి తెలిసిందే.సోమవారం గ్రామానికి వచ్చిన శ్రీనివాస్‌రెడ్డి రెండు బాదిత కుటుంబీకులను పరామర్శించారు.రెండు కుటుంభీకులకు 25వేల చోప్పున,50వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. వారి పిల్లల చదువులకు అవసరమైన, తనవంతు సహాయాన్ని అందిస్తానని హమీ ఇచ్చారు.ఆయన వెంట నవాబుపేట మాజీ సర్పంచ్ కిష్టయ్య,కాంగ్రెస్ నాయకులు దప్పు మొగులయ్య, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సి.హెచ్.ఎల్లయ్య,వార్డు సభ్యులు నాగరమేష్,మంగారి సంగమేష్,నాయికోటి కిష్టయ్య,ఎరుకలి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## 113వ రోజుకు చేరిన రిలే నిరహార దీక్షలు



రిలే నిరాహార దీక్షలు చేస్తున్న దృశ్యం

**రామాయంపేట,జులై 17, ప్రభాతవార్త:** రామాయంపేట రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు నేటికి 113వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మట్లాడుతూ ఇన్ని రోజుల నుండి నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికి ప్రభుత్వనికి గాని, స్థానిక నాయకులకు గాని చిమ కుట్టినట్లు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి వెంటనే రెవెన్యూ డివిజన్ ప్రక్రియను మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు పాల్గొన్నారు.

## మల్లన్న గుడి వద్ద బోరు ఏర్పాటు



మల్లన్న గుడి వద్ద బోరు వేస్తున్న దృశ్యం

**రామాయంపేట,జులై 17, ప్రభాతవార్త:** మైనంపల్లి సోషల్ సర్విస్ ఆర్గనైజింగ్ చైర్మన్ మైనంపల్లి రోహిత్‌రావు సహకారంతో రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ మల్లిఖార్జున దేవస్థాన ప్రాంగణంలో నూతన బోర్ డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు. ఎమ్ఎస్‌వో సభ్యుడు వెంకుగారి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా బోర్‌ను వేశారు. తాము కోరగానే బోరు వేసి నీటి సమస్య తిరుస్తున్నందుకు రామాయంపేట యాదవ సంఘం నాయకులు, ప్రజలు డా., మైనంపల్లి రోహిత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోండయ్యగారి పరశురాంగౌడ్, బస్సీరాథ్, పాండు నాయక్, యదవ సంఘం నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని సన్మానించిన అంబేద్కర్ పూలే సమితి

**నాగల్‌గిద్ద, జులై 17, ప్రభాతవార్త:** నాగల్‌గిద్ద పోలీసు ఠాణాలో ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన విద్య చేతన్‌రెడ్డిని అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు రహీమ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పండరిల ఆధ్వర్యంలో సోమవారం పూలమాలలు, శాలువాతలతో ఘనంగా సన్మానించారు. మండలంలో శాంతి భద్రతలకు తమ వంతు సహకారం అందిస్తామని ఎస్ఐకి హామి చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు ఈ భీమాసేన, డివిజన్ అధ్యక్షులు ఎస్ నర్సింలు, మండల అధ్యక్షులు చౌహాన్ శివాజీ, నారాయణఖేడ్ మండల అధ్యక్షులు కర్ర రమేష్, నాయకులు శంకర్, ప్రకాశ్ పాల్గొన్నారు.



నూతన ఎస్ఐని సన్మానిస్తున్న అంబేద్కర్ పూలే సేవా సమితి బాధ్యుల దృశ్యం



ఆలయంలో హుండీని లెక్కిస్తున్న దృశ్యం

## మహంకాళి దేవస్థానం హుండీ లెక్కింపు

### బోనాల జాతర ఆదాయం 78,180 రుపాయలు

**రామాయంపేట,జులై 17, ప్రభాతవార్త:** రామాయంపేట పట్టణంలో మూడు రోజుల పాటు జరిగిన మహంకాళి దేవస్థానం ఉత్సవాల సందర్భంగా భక్తులు హుండీలో వేసిన కానుకలను సోమవారం నాడు లెక్కించారు. మెదక్ ఉమ్మడి జిల్లా దేవాదాయ, ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శివరాజు, ఆలయ ఈవో మోహన్‌రెడ్డి, ఆలయ ట్రస్టు చైర్మన్ సరాపు పాండురంగాచారి, కమిటి సభ్యులు హుండీని తెరచి లెక్కించారు. బోనాల ఉత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు జరిగిన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సి శేరిసుభాష్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కుమారుడు మైనంపల్లి రోహిత్‌రావు జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డితో పాటు పలువురు ప్రముఖులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు. భక్తుల వద్ద నుండి 78వేల 180 రుపాయల హుండి ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహంకాళీ దేవస్థానం పాలకమండలి సభ్యులు, చింతల రాములు పటేల్, బసన్నపల్లి రాజు యాదవ్, మర్కు దత్తు సాగర్, ఎర్రం ఆంజనేయులు, టంకరి నాగమణి, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ పరీక్ష కేంద్రం



ఉచిత డయాబెటిస్ కేంద్రంలో పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**రామాయంపేట,జులై 17, ప్రభాతవార్త:** రామాయంపేట పట్టణంలోని లలితా దేవి ఆసుపత్రిలో సోమవారం నాడు ఉచిత డయాబెటిస్ పరీక్షా కేంద్రాన్ని స్థానిక లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ దేమే యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా షుగర్ వ్యాధి అవగాహన కర పత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా డయాబెటిస్ చైర్మన్ సుజాత సూర్య రాజు హజరయ్యారు. లయన్స్ క్లబ్ ఇంటర్‌నేషనల్ నుండి డయాబెటిస్ పరీక్ష పరికరా లను ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. గౌరవ అతిధులుగా రీజినల్ చైర్మన్ రాధాకిషన్, జోన్ చైర్మన్ రవీందర్ గౌడ్‌లు పాల్గొన్నారు. ఈ పరీక్షా కేంద్రంలో ప్రతి రోజు షుగర్ పరీక్షను ఉచితంగా చేసుకోవచ్చని, ఈ బాధ్యతను లలితా దేవి ఆసుపత్రికి అప్పగించడం జరిగిందన్నారు. వారు ముందుకు రావడం పట్ల పలువురు వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కైలాసం, వైస్ ప్రసిడెంట్ దారం రమేష్,సెకండ్ వైస్ ప్రెసిడెంట్ దోమకోండ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామాల్లో బోనాల ఊరేగింపు

### పాల్గొన్న కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జీ కాట శ్రీనివాస్‌గౌడ్



బోనాల ఊరేగింపులో పాల్గొన్న కాట శ్రీనివాస్‌గౌడ్

**గుమ్మడిదల, జులై 17, ప్రభాతవార్త:** ఆషాడ మాసం బోనాల సందర్భంగా బొంతపల్లి గ్రామంలో పోచమ్మగుడిలో అమ్మవారిని పటాన్‌చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్‌గౌడ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఫలహారం బండి మరియు తొట్టెల ఊరేగింపులో పాల్గొన్నారు. అలాగే దోమడుగు గ్రామంలో యాదగిరి, సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన తొట్టెల ఊరేగింపు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగ్‌రావు, ఎంపిటిసి నాగేందర్‌గౌడ్, శంకర్ యాదవ్, మైపాల్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, వినోద్ కుమార్, బాలకృష్ణ, మల్లేష్, ఆంజనేయులు, ఆజాం, బాలు, సురేందర్‌రెడ్డి, సాయి, మోహన్, శివ, మల్లేష్, అనిల్, చంద్రశేఖర్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



బాధిత కుటుంబానికి ఎల్‌ఓసి అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరువు, జులై 17, ప్రభాతవార్త:** ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరువు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీకి చెందిన రంగయ్య శెట్టి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన రూ.90 వేల ఎల్‌ఓసిని సోమవారం రంగయ్యశెట్టి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు దశరథరెడ్డి, వెంకట్‌రెడ్డి, నాగేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతు భీమాపై అవగాహన : ఏఈఓ సాయిలు

**న్యాల్‌కల్, జులై 17, ప్రభాతవార్త:** ఈ నెల 18వ తారీఖున మండలంలోని హద్నూర్ గ్రామంలోని రైతు వేదికలో రైతు భీమాపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హద్నూర్ ఏఈఓ సాయిలు తెలిపారు. ఉదయం 9.30లకు ప్రారంభం అయ్యే అవగాహన కార్యక్రమానికి ఇప్పటి వరకు రైతు భీమా చేసుకుని రైతులు అవసరమైన పత్రాలతో చేరుకుని రైతు భీమా కోసం ధరఖాస్తు చేసుకోవాలని వివరించారు. ఇదిలా ఉండగా హద్నూర్ పంచాయితీ పరిధిలోని రైతులు వానాకాలంలో తాము సాగు చేసిన పంటల వివరాలను నమోదు చేసుకోవాలని వివరించారు. రైతులు పెద్ద సంఖ్యలో చేరుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఈఓ సాయిలు సూచించారు.

### కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ స్కాలర్‌కు ఇన్వెస్టిగేటర్ ట్రావెల్ అవార్డు

అత్యంత ప్రతిష్ఠాత్మకమైనన్యూఇన్వెస్టిగేటర్ ట్రావెల్ అవార్డును 2023 సంవత్సరానికిగానూ తమ యూనివర్శిటీలోని బయోటెక్నాలజీ డిపార్ట్‌మెంట్‌లో పిహెచ్‌డి స్కాలర్ అయిన లక్ష్మీ సౌమ్య ఎన్నికయ్యారని కెఎల్ డీమ్డ్ టుబి యూనివర్శిటీ వెల్లడించింది.



దైవ దర్శనానికి బారులు తీరిన భక్తుల దృశ్యం

## అమావాస్య పూజలందుకున్న కేతకి సంగమేశ్వరుడు

**ఝరాసంగం, జులై 17, ప్రభాతవార్త:** అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని మంల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తులతో కిక్కిరిసింది. అమావాస్య పర్వదినం కావడంతో పాటు పరమేశ్వరుడికి ఇష్టదినమైన సోమవారం కావడం, ప్రభుత్వ సెలవు రోజు కావడంతో సదూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తమ పిల్లాపాపలతో చేరుకోవడంతో ఆలయ పరిసరాలను సందడిగా మారాయి. ఆలయానికి చేరుకున్న భక్తులు అమృతగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు స్వామి వారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పోలీసులు, ఆలయ సిబ్బంది తగు చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శశిధర్, ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం, ఎస్ఐ రాజేందర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు, జూనియర్ అసిస్టెంట్ శివకుమార్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీని బస్సులో ప్రయాణం సురక్షితం



అంబాజీపేటలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట,జులై 17, ప్రభాతవార్త:** గ్రామాల దూరాన్ని తగ్గిస్తూ ప్రజలను దగ్గరికి చేస్తున్న ఆర్టీసీ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అంబాజీపేట విలేజ్ ఆఫీసర్ సుంకరి రాజా గౌడ్ తెలిపారు. సోమవారం మండల పరిధి అంబాజీపేటలో ఆర్టీసీ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఆర్టీసి బస్సులో ప్రయాణం ఎంతో సురక్షితం అని, ఆర్టీసీ వల్ల ఎన్నో రకాల లాభాలు కూడ ప్రయాణికులకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆర్టీసీ గురించి, పాసుల గురించి, రాయితీల గురించి వివరించారు. అలాగే వివాహది శుభకార్యాలకు కూడ తక్కవ ధరలకే అద్దెకు కూడ ఇవ్వబడుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సాయిలు, వార్డు సభ్యుడు లక్ష్మణ్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్ గౌడ్, సుంకరి నవీన్ గౌడ్, రవి గౌడ్, యాదగిరి, నారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పంచాయతీకార్మిక జేఏసీతో చర్చలు జరపాలి

**ఘట్‌కేసర్, జులై 17, ప్రభాతవార్త:** న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి మేడ్చల్ జిల్లా కార్యదర్శి నాగనిగళ్లల బాలపీరు డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మండల కార్యాయం ముందు గ్రామపంచాతీ కార్మికులు చేస్తున్న సమ్మె సోమవారంతో 12వ రోజులకు చేరుకుంది. సమ్మె చేస్తున్న దీక్షా శిభిరాన్ని ఆయన సందర్శించి కార్మికులకు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ రాష్ట్రంలో 12,769 గ్రామాల్లో 50 వేల మంది పంచాయతీ సిబ్బంది ఎండ, వాన, చలిలో ప్రజలకు ప్రత్యక్ష సేవలు అందిస్తున్నారని నూటికి 80 శాతం మంది దళితులేనని వీరి న్యాయమైన డిమాండ్లు వెంటనే నెరవేర్చాలన్నారు. కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగం పర్మనెంట్ చేయాలని, పారిశుద్య విధులు నిర్వహిస్తున్నది ఎక్కువగా దళితులే నని సర్కార్ వారి సమస్యలు తీర్చాలన్నారు. ఈకార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు మధు, మహేశ్వరీ, సిఐటియు మండల కార్యదర్శి ఎన్.సభిత, సీపీఎం జిల్లా నాయకులు చింతల యాదయ్య, గ్రామపంచాయతీ కార్మికులు శివ, బాలరాజు, శ్రీను, వేణు, బాబు, ముత్యాలమ్మ, భారతమ్మ, లక్ష్మమ్మ, మైసమ్మ, జంగయ్య, దాసు, ప్రవీణ్, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పర్యటనను విజయవంతం చేయాలి: అంజయ్య యాదవ్

**యాచారం, జులై 17 ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా గంగాపురం కిషన్‌రెడ్డి భాద్యతలు చేపట్టిన అనంతరం మొదటగా ఈ నెల 20న బాటసింగారంలో అసంపూర్తిగా కట్టి వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిశీలనకు వస్తున్నందున బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మరిపల్లి అంజయ్యయాదవ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## హరితహారం పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న వెంకట్‌గోపాల్ తదితరులు

**నర్సాపూర్, జులై 17.ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిఫల్ పరిధిలోని ప్రధాన రోడ్డు పక్కల హరిత హారం క్రింద పనులు మొక్కలు నాటుట, చెత్తా చెదారాల పరిశుభ్రత వంటి పనులు నడుస్తుతున్నాయి. సోమవారం నర్సాపూర్ మున్సిఫల్ కమీషనర్ వెంకట్‌గోపాల్ నర్సాపూర్ హైద్రాబాద్ జాతీయ రోడ్డులో నడుస్తున్న హరితహారం పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్బంగా మున్సిఫల్ సిబ్బందికి ఈ రోడ్డు పక్కల ఎటువంటి పిచ్చి మొక్కలు, చెత్తా చెదారాలు లేకుండా పరిశ్శుభ్రం చేయాలని వారికి సూచించారు. అంతేగాక నర్సాపూర్ మున్సిఫల్ పరిధిలో వారానికి ఒక రోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో వార్డు కౌన్సిలర్ సహయంతో వార్డునంతా పరిశుభ్రం చేయవల్సిఉంటుందని తెలిపారు. ఈ మేరకు అన్ని వార్డుల్లో పరిశుభ్రం చేయిస్తామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంట్ గోపాల్‌తో పాటు మున్సిఫల్ సిబ్బంది, కార్మికులు తదితరులున్నారు.

### ఇవాస్‌తో బీ2సీలో ఇన్‌ఫ్రా.. మార్కెట్ వెంచర్లు

భారతదేశంలోని ప్రముఖ టెక్ ఎనేబుల్డ్ కన్‌స్ట్రక్షన్ సొల్యూషన్స్ కంపెనీ ఇన్‌ఫ్రా మార్కెట్ తన తదుపరి రాబోయే బ్రాండ్ ఇవాస్‌తో వినియోగదారుల ఉత్పత్తుల మార్కెట్లోకి తన సాహసోపేత ప్రవేశాన్ని ప్రకటించింది. బ్రాండ్ ప్రముఖ బాలీవుడ్ నటి వ్యవస్థాపకురాలు వెల్నెస్ ఇన్ఫ్లుయెన్సర్, అన్నింటికంటే మించితల్లి అయిన శిల్పాశెట్టి కుంద్రాను బ్రాండ్ ప్రచారకర్తగా చేర్చుకుంది.